నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

బుధవారం 15 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 15, 2023

ADILABAD

పేజీలు : 8
PAGES



నేరడిగొండ: ప్రచారంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి జాదవ్ అనిల్



కడెం: ఖానాపూర్ నియోజకవర్గ ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్



లోకేశ్వరం: రోడ్ షో నిర్వహిస్తున్న ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి



నిర్మల్ అర్బన్: చింతకుంటవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



బేల మండలంలోని వరూర్ రోడ్ షోలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

# గులాబీ సైన్యం.. గెలుపే ధ్యేయం

-8లో..

## నియోజకవర్గాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- సభలు, సమావేశాలు, రోడ్‌షోలతో అభ్యర్థులు బిజీ
- అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం
- పదేళ్ల ప్రగతి, మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రేణులు

**ఎన్నికలు సమీపిస్తున్న** నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకున్నది. అభ్యర్థులు సభలు, సమావేశాలు, రోడ్‌షోలతో బిజీగా మారగా, గులాబీ సైన్యం మాత్రం గెలుపే ధ్యేయంగా ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నది. ఏ ఊరికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతుండగా, గెలుపు ధీమా వ్యక్తమవుతున్నది. మంగళవారం నిర్మల్, ముథోల్, ఖానాపూర్, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో అభ్యర్థులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, విఠల్ రెడ్డి, జాన్సన్ నాయక్, జోగు రామన్న, అనిల్ జాదవ్ పర్యటించగా, అనూహ్య స్పందన వచ్చింది. ప్రభుత్వం పదేళ్లలో సాధించిన ప్రగతి, మ్యానిఫెస్టో గురించి వివరించి ఓట్లు అభ్యర్థించగా, ఆయా వర్గాల నుంచి స్వచ్ఛందంగా మద్దతు లభించింది.

# ఆమెకు అందలం

**మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు**

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 22.21 లక్షల ఓటర్లు
- పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం

..2లో

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం** అతివల సంక్షేమానికి అత్యద్భుత పథకాలను ప్రవేశపెట్టింది. ఆకాశంలో సగం, అవనిలో సగం అంటున్న మహిళలకు అన్నీతానై నిలిచింది. కేసీఆర్ కిట్టు, కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్, ఆసరా పింఛన్, రుణాలు, ఆరోగ్య లక్ష్మి, ఆరోగ్య మహిళ వంటి స్కీములు ప్రవేశపెట్టి మహిళల ఆదరణ పొందింది. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందిస్తూ ఆర్థికంగా ఎదగడానికి తోడ్పాటును అందించింది. రాజకీయంగా రాణించడానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. తాజాగా సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో కూడా ప్రతి పేద మహిళకు ప్రతినెలా రూ.2,500 ఇవ్వాలని నిర్ణయించారు. సోమవారం ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల జాబితాలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మహిళా ఓటర్లే అధికంగా ఉండగా.. వీరే గెలుపోటముల్లో కీలకంగా మారనున్నారు. కాగా.. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నారీమణులు జై కొడుతుండడం కొసమెరుపు. *- మంచిర్యాల, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



విలేకరుల సమావేశంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత

..2లో

# 'కంది'పోతావ్.. జాగ్రత్త..

## ఆరోపణలు రుజువు చేయకపోతే చెప్పుదెబ్బలు తింటావా?

- ప్రజా సేవ ముసుగులో దోచుకునేందుకు వస్తున్న వ్యక్తివి నీవు..
- ఓ మహిళా అని చూడకుండా అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గుచేటు
- డబ్బులున్నాయనే అహంకారంతో మాట్లాడుతున్నావ్.. గుణపాఠం తప్పదు..
- విలేకరులతో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత
- బేల పోలీస్‌స్టేషన్‌లో శ్రీనివాస్‌రెడ్డిపై కేసు..